మాట్లాడుతున్న అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రంగయ్య

బలవంతపు భూ సేకరణను అడ్డుకుంటాం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 22 : అభివృద్ధి కార్యక్రమాల పేరుతో బలవంతపు భూ సేకరణను అడ్డుకుంటామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రగంయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమిని నమ్ముకొని బతుకుతున్న రైతాంగానికి ప్రత్యామ్నాయం చూపకుండా ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కొంటున్నదని, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం రైతులను బలిపశువులను చేయడం సరైంది కాదన్నారు. కేవలం 50శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మిగతా వారిని వదిలేసిందన్నారు. ఈ నెల 26న దేశవ్యాప్తంగా జరుగే నిరసన కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాయం చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, జగ్గన్న, పైండ్ల యాకయ్య, ఎల్లయ్య, భిక్షం పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో

డాటా ఎంట్రీకి అవస్థలు

డోర్నకల్ : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటాను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసేందుకు కంప్యూటర్ ఆపరేటర్లు ఇబ్బందులు పడుతున్నారు. మొదటి రోజు టెక్నికల్ సమస్య వల్ల ఉదయం ఒకసారి ఓపెన్ అయిన సర్వే అప్లికేషన్ మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓపెన్ కాలేదు. దీంతో ఆపరేటర్లు నిరుత్సాహపడ్డారు. డేటా ఎంట్రీ ప్రక్రియను డిప్యూటీ సీఈవో నర్మద, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మీర్జా మున్వర్‌భేగ్, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారు.

యూటీఎఫ్ కేజీబీవీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా మంజుల

మంజుల

మహబూబాబాద్ రూరల్ : టీఎస్ యూటీఎఫ్ కేజీబీవీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా ఎం మంజుల నియమితులయ్యారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కేజీబీవీ విభాగం సీఆర్టీల సదస్సులో ఆమెను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ తెలిపారు. యూటీఎఫ్ నాయకులు మురళీకృష్ణ, కేజీబీవీ ఉపాధ్యాయులు మంజులకు అభినందనలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కొత్తగూడ, నవంబర్ 22 : పెండింగ్ బిల్లులను చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016లో జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత ఉమ్మడి జిల్లాల నుంచి జడ్పీజీపీఎఫ్ కార్యాలయాలు కొత్త జిల్లాలకు మార్చబడ్డాయన్నారు. తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించి జడ్పీజీపీఎస్ లోన్స్ గానీ, పార్ట్ ఫైనల్స్ గానీ, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు జడ్పీజీపీఫ్ ఫైనల్ పేమెంట్స్ గానీ మార్చి 2024 నుంచి నేటి వరకు రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల సాంబయ్య, మండల అధ్యక్షుడు తీగల రమేశ్, మేడ నర్సింహారావు, కొప్పుల రేనేశ్వర్, ఎల్ రవి, సూర్యనారాయణ, కీర్తి, ప్రియ, యాదగిరి పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలుగొద్దు

- కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

కొనుగోలు కేంద్రంలో విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలిస్తున్న కలెక్టర్

మరిపెడ, నవంబర్ 22 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. మండలంలోని తండాధర్మారం, పురుషోత్తమాయగూడెం, అబ్బాయిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఏర్పాట్లను రైతులను అడిగి తెలుసుకున్నారు. విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రోజువారీగా ధాన్యం కొనుగోళ్లు, రైతుల పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

సర్వే ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

మున్సిపల్ కేంద్రంలోని మోడల్ స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, సెయింట్ ఆగస్టీన్ పాఠశాలల్లో కొనసాగుతున్న చిన్నగూడూరు, మరిపెడ మండలాలకు చెందిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు (డేటా ఎంట్రీ)ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. తప్పులు లేకుండా డాటా ఎంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో పురుషోత్తం, తహసీల్దార్ సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో జీపీలకు నిధుల కొరత

- ఖర్చుల కోసం పాత మోటర్ల వేలం
- బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండా వెంకన్న

హరిపిరాల జీపీ ఎదుట పాతమోటర్లు, పనికిరాని వస్తువులను వేలం వేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

తొర్రూరు, నవంబర్ 22:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామ పంచాయతీలకు నిధుల కొరత ఏర్పడిందని, గ్రామపంచాయతీలకు డబ్బులు లేక గ్రామంలో ఉన్న పాత మోటర్లు, ఇతర పాత సామగ్రిని వేలం వేసి రోజువారీ ఖర్చులు వెళ్లదీసుకునే పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ హరిపిరాల గ్రామ అధ్యక్షుడు కొండా వెంకన్న అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడం గ్రామ కార్యదర్శులు పెట్టుబడి పెట్టి రోడ్డుమీద పడ్డ పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ ఉద్యోగులు పెట్టుబడి పెట్టి గ్రామ అవసరాలు వెల్లదీస్తున్నట్లు తెలిపారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీలకు నిధులు సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదని, మా జీ మంత్రి దయాకర్ రావు చేసిన అభివృద్ధి ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ఎవరు ఏమి చేశారో గ్రహించాలని ప్రజలను కోరారు. దొంగ హామీలతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ గ్రామాల్లో ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళి, తోట మురళి, ఐలోని, లింగ య్య, పాషా, యాత్ నాయకులు సురేశ్, రమేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్ల చోరీ ముఠా అరెస్టు

- అదుపులో ఆరుగురు .. పరారీలో ఇద్దరు
- 18 విద్యుత్ మోటర్లు, ఆటో స్వాధీనం
- వెల్లడించిన డీఎస్పీ తిరుపతిరావు

డోర్నకల్ పోలీసుస్టేషన్ ఆవరణలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

డోర్నకల్, నవంబర్ 22 : విద్యుత్ మోటర్లు చోరీకి పాల్పడుతున్న దొంగల ముఠాను శుక్రవారం డోర్నకల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు డోర్నకల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు కేసు వివరాలను వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం .. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో కొందరు గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. నాలుగు నెలల నుంచి జిల్లాతోపాటు ఖమ్మం జిల్లాలో 21 మోటర్లు అపహరించారు. వీరిలో ఖమ్మం జిల్లా హనుమాన్‌నగర్ కాలనీలో నివాసముంటున్న షేక్ మహమ్మద్ సాహెబ్ ఇంట్లో, కోతుల వాగు చెట్ల పొదల్లో 18 మోటర్లు దాచిపెట్టారు. మిగిలిన మూడు మోటర్లను అమ్మి జల్సా చేశారు. కస్నాతం డా ఏరియాలోని కోతులవాగు చెట్ల పొదల్లో ఉంచిన నాలుగు మోటర్లను ఆటోలో తీసుకెళ్తూ, తోడేళ్ల గూడెం శివారులో శుక్రవారం పోలీసులకు పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లాకు కట్టా విజయ్, వేల్పుల వినేశ్, పడిపల్లి మహేశ్, పిప్పళ్ల జగన్, అన్నారం ఉపేందర్, గోకినపల్లి భరత్‌కుమార్ పట్టుబడిన వారిలో ఉండగా, వట్టికూట్టి సాయి కిరణ్, షేక్ మహమ్మద్ సాహెబ్ పరారీలో ఉన్నారు. వీరి నుంచి 18 విద్యుత్ మోటర్లు, ఆటో స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా కరెంటు మోటర్ దొంగలను పట్టుకున్న సీఐ భూక్యా రాజేశ్, ఎస్సై వంశీధర్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరావు, సోమేశ్, రామన్న, సైదు లు, రవి, శ్రావణ్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతిరావు అభినందించారు.

వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

రామన్నగూడెంలో వరిని పరిశీలిస్తున్న మల్యాల కృషి విజ్ఞాన వేదిక శాస్త్రవేత్తలు

నర్సింహులపేట : నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ఈ నెల 19న 'నమస్తే తెలంగాణ'లో 'నకిలీ విత్తనాలపై నజర్ ఏది'? అనే శీర్షికతో కథనం ప్రచురితమైం ది. దీంతో స్పందించిన మల్యాల కృషి విజ్ఞాన వేదిక శాస్త్రవేత్తలు కాంత్రికుమార్, రాంబాబు శుక్రవారం జై శ్రీరాం వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం పంట కోతదశలో ఉన్నందున ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ విజయచందర్, ఏవో వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం ఇంట్లో తవ్వకాలు

గుప్త నిధుల కోసం తవ్విన గుంత

డోర్నకల్, నవంబర్ 22 : గుప్త నిధుల కోసం ఇంట్లో తవ్వకాలు జరిపిన ఘటన సీరోలు మండలం మన్నెగూడెం గ్రామంలో శుక్రవారం కలకలం రేపింది. గ్రామస్తుల కథనం ప్రకారం... మన్నెగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో గుప్త నిధులున్నాయని, ప్రత్యేక పూజలు చేసి తవ్వకాలు జరిపాడు. ఈ విషయం గ్రామంలో చర్చగా మారింది.

బీజేపీవి కార్మిక వ్యతిరేక విధానాలు

గార్ల, నవంబర్ 22 : బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి జీ సక్రు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సూత్రపు మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గార్లలో ఈ నెల 23న, జిల్లా కేంద్రంలో 26న నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరభద్రం, గణేశ్, సర్వయ్య, మంగయ్య, సక్రు పాల్గొన్నారు.

జీవన భృతి రూ.12వేలు ఇవ్వాలి

కొత్తగూడ, నవంబర్ 22 : తెలంగాణ వ్యాప్తంగా 60లక్షల మంది వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తగూడ తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట నిరసన వ్యక్తం చేసి, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ కార్మికులను గుర్తించి ఏడాదికి రూ.12వేల జీవన భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు కానీ, అమలుచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గొంది సమ్మయ్య, మండల నాయకులు కంగాల పాపయ్య, కొమ్మాలు, సారయ్య,వెంకన్న, సారయ్య పాల్గొన్నారు.

రక్షణ చర్యలు తీసుకోవాలి

గార్ల : చలి ప్రభావం ఉన్నందున రైతులు వరి నారు రక్షణకు చర్యలు తీసుకోవాలని ఏవో రామారావు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో వరినారు క్షేత్ర సందర్శన చేశారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కిరణ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

నెల్లికుదురు, నవంబర్ 22 : సమగ్ర కుటుంబ సర్వే వివరాల ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఉద్యాన అధికారి మరియన్న అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్ ప్రక్రియను ఎంపీడీవో బాలరాజుతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా వివరాలు ఆన్‌లైన్ చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పద్మ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి, ఉద్యాన జిల్లా అధికారి మరియన్న

'నాస్' పరీక్షను తేలికగా తీసుకోవద్దు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 22 : దేశవ్యాప్తంగా డిసెంబర్ 4న జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను తేలికగా తీసుకోవద్దని విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాస్ పరీక్షకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝాన్సీ, వరలక్ష్మి, బాలాజీ, శంకర్, సృజన పాల్గొన్నారు.

రైతులకు సమస్యలు లేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 22 : కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఏపీఎం తిలక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్యాల గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్ :ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సూర్ణపు సోమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కళాకారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కళాకారులకు అనేక హామీలిచ్చిందని, ఏడాది కావొస్తున్నా అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో సైదులు, శ్రీనివాస్, స్వామి, మల్లేశ్, నరేందర్ పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఖాళీగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోకేశ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో ఆఫీస్‌లో సూపరింటెండెంట్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. పరీక్షలు దగ్గర పడుతున్నా ఇంత వరకు ఉపాధ్యాయులను నియమించలేదని, వెంటనే ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, వికాశ్, సాయి, కిరణ్ పాల్గొన్నారు.

కాలనీల్లో సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటీ పరిధి శివారు కాలనీల్లో సౌకర్యాలు కల్పించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారధి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన 22వ వార్డులోని ఎస్సీ కాలనీలో శ్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాలనీల్లో విద్యుత్, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పలు చోట్ల డ్రైనేజీలు లేక మురుగు మొత్తం రోడ్డుపైకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, నవీన్, సాంబలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకే ప్రయోజనం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్పొరేట్ శక్తులకే ప్రయోజనం కలుగుతున్నదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌ల వల్ల కనీసం వేతనం, ఉద్యోగ భద్రత, 8 గంటల పని, ట్రేడ్ యూనియన్ హక్కులు ఆగమ్యగోచరంగా మారయన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను బీజేపీ లేకుండా చేసిందన్నారు. హక్కుల సాధన కోసం ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంట ఉపేందర్, రాజ మౌళి, నాగన్న, వీరన్న, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

వసతి గృహాలను నిర్లక్ష్యం చేస్తే సహించం

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలోని వసతి గృహాలను నిర్లక్ష్యం చేస్తే సహించమని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల ప్రత్యేకాధికారులు వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికను పంపించాలన్నారు. చలికాలం దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలు శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గణేశ్, కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించాలి

మహబూబాబాద్ రూరల్: అంగన్‌వాడీ సెంటర్లు, గ్రామ పంచాయతీల్లో తప్పనిసరిగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా లో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను వచ్చెనెల వరకు పూర్తి చేయాలన్నారు. నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి అనుమతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం పాల్గొన్నారు.

మాక్ టెస్టుల నిర్వహణ

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 22 : జిల్లాలో గ్రూప్-2 పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ అభ్యర్థులకు రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 29వరకు దరఖాస్తు చేసుకోవాలని, టెస్టు-1 డిసెంబర్ 2,3న, టెస్టు-2 9, 10న ఉంటుందన్నారు. గ్రూప్-2 కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వివక్ష చూపొద్దు

మహబూబాబాద్ రూరల్ : హెచ్ఐవీ, సుఖవ్యాధులకు సంబంధించిన సేవలన్నీ ఒకేచోట లభిస్తాయని డీఎంహెచ్‌వో మురళీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఐవీ సోకిన లేదా ప్రభావితమైన వ్యక్తిపై వివక్ష చూపడం చట్ట ప్రకారం నేరమన్నా రు. ఎవరైనా చూపితే 3 నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని కోరారు.

ప్రథమ చికిత్సా కేంద్రం ఏర్పాటు

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టులో శుక్రవారం ప్రథమ చికిత్సా కేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ శుక్రవారం ప్రారంభించారు. కోర్టుకు వచ్చే కక్షిదారులలో మహిళలు, వృద్ధులు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కావాల్సి వస్తే ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి క్రీడలు

కేసముద్రం, : కల్వల ప్రభుత్వ పాఠశాలలో నేటి నుంచి 3రోజుల పాటు 68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు జడ్పీఎస్ఎస్ హెచ్ఎం బండారు నరేందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. అండర్ - 17 విభాగంలో నెట్‌బాల్, అండర్ -19 విభాగంలో గట్కా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. ఆయన వెంట పీఈటీలు కొప్పుల శంకర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వీరారెడ్డి, ఉపాధ్యాయులు ఏకాంబ్రం, సదానందం, ఐలయ్య, విజయ్‌చందర్ ఉన్నారు.

పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి

కేసముద్రం : విద్యార్థులు పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా చేసుకోవాలని డీసీవో సుజాత సూచించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే గురుకులంలో పుస్తకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, శైలజ, ప్రియాంక, సరిత, సుమతి, మాధురి, ప్రశాంతి, శిరీష, చందన, ఉమ పాల్గొన్నారు.

25న హిందూ చైతన్య రథయాత్ర

గార్ల, నవంబర్ 22: ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో గార్ల మండలంలో ఈ నెల 25న గార్ల, మర్రిగూడెం, బొర్రసక్రు తండాలో హిందూ చైతన్య రథయాత్ర నిర్వహిస్తున్నట్లు శుక్రవారం గార్ల మండల కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

తొర్రూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు, నవంబర్ 22 : రైతును రాజు చేయడమే ప్రభుత్వ సంకల్పమని ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పెద్దమంగ్యా తండాలో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి నిరంజన్, ఏఎంసీ డైరెక్టర్లు అచ్చిరెడ్డి, వెంకటాచారి, సంధ్యారాణి, రామ్మూర్తి, నాయకులు నరేందర్‌రెడ్డి, మహేందర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

నెల్లికుదురు, నవంబర్ 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సీపీఎం మండల కార్యదర్శి సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 26న మహబూబాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ నుంచి తహసీల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, అనంతరం చేపట్టనున్న మహాధర్నాలో ప్రజా సంఘాలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలకుంట్ల సాయిలు, పెరుమాండ్ల బాబూగౌడ్, నవీన్, చిర్ర సత్యనారాయణ, భిక్షపతి, ఇరుగు అనిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరన్న

మృతుడి కుటుంబానికి పరామర్శ

నర్సింహులపేట : జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన అజ్మీరా పోరియా (58) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శు